# Birthday Celebrations of Major Dhyan Chand

## (National Sports Day)

తేది: 29.08.2018

ద్రావిడ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అధ్యక్షతన పెరియార్ భవన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రముఖ హాకీ క్రీడాకారులైన ధ్యానచంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకోవడం హర్షణీయమన్నారు. క్రీడాకారులందరూ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ క్రీడల్లో దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య కరీముల్లా, అకడమిక్ డీన్ నారాయణప్ప, ఆచార్య శ్రీనివాసకుమార్, ఆచార్య కనకరత్నం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

